# Visit of BIMSTEC Secretary General to India (August 22-25, 2022)

August 26, 2022

## బిమ్స్‌టెక్ (BIMSTEC) సెక్రటరీ జనరల్ భారత పర్యటన (ఆగస్ట్ 22-25, 2022)

ఆగస్ట్ 26, 2022

1. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) సెక్రటరీ (తూర్పు) శ్రీ సౌరభ్ కుమార్ ఆహ్వానం మేరకు బిమ్స్‌టెక్ (BIMSTEC) సెక్రటరీ జనరల్ గౌరవనీయ శ్రీ టెంజిన్ లేక్‌ఫెల్ 2022 ఆగస్ట్ 22-25 తేదీల్లో భారత్‌లో పర్యటించారు.

2. ఈ పర్యటన సందర్భంగా, గత సదస్సు (2022 మార్చి 30)లో ఆమోదించిన బిమ్స్‌టెక్ చార్టర్ ప్రకారం బిమ్స్‌టెక్ సంస్థాగత స్వరూపాన్ని స్థిరీకరించడం అలాగే మరింత అభివృద్ధి చేయడంపై పర్యటనలో ఉన్న బిమ్స్‌టెక్ సెక్రటరీ జనరల్‌తో కూలంకషంగా చర్చలు జరిగాయి. ఉగ్రవాద నిరోధం, విపత్తు నిర్వహణ, సముద్ర సహకారం మరియు ఇంధన భద్రతతో సహా భారత్ నాయకత్వం వహిస్తున్న నిర్దిష్ట రంగాల్లో సహకారాన్ని త్వరితగతిన ముందుకు తీసుకెళ్లడంపై కూడా చర్చలు జరిగాయి. పేదరిక నిర్మూలన, కనెక్టివిటీ, అలాగే వాణిజ్యం మరియు పెట్టుబడులకు సంబంధించి మూడు బిమ్స్‌టెక్ ప్రాధాన్యతా రంగాల్లో ప్రస్తుత సహకార కార్యకలాపాలను కూడా ఈ సందర్భంగా సమీక్షించారు.

3. డిప్యూటీ జాతీయ భద్రతా సలహాదారు, విద్యుత్ శాఖ సెక్రటరీ, మరియు జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ మెంబర్-సెక్రటరీని కూడా సెక్రటరీ జనరల్ కలుసుకున్నారు, అలాగే ఆయా రంగాల్లో బిమ్స్‌టెక్ సహకారాన్ని సమీక్షించారు.

4. అభివృద్ధి చెందుతున్న దేశాలకు సంబంధించిన పరిశోధన మరియు సమాచార వ్యవస్థ (ఆర్ఐఎస్) ద్వారా "భాగస్వామ్యాల ద్వారా వృద్ధికి పునరుత్తేజం ఇవ్వడం- బిమ్స్‌టెక్ పాత్ర" అనే పేరుతో నిర్వహించబడిన పబ్లిక్ ఇంటరాక్టివ్ సెషన్‌లో కూడా ఆయన పాల్గొన్నారు. దీనికి థాయ్‌లాండ్, భూటాన్ మరియు మయన్మార్ రాయబారులతో పాటు న్యూఢిల్లీలోని బిమ్స్‌టెక్ దౌత్య మిషన్‌లకు చెందిన సీనియర్ దౌత్యవేత్తలు కూడా హాజరయ్యారు.

5. 2022 ఆగస్ట్ 24న విదేశీ వ్యవహారాలు మరియు విద్యా శాఖ సహాయ మంత్రి (ఎంఓఎస్) డా. రాజ్‌కుమార్ రంజన్ సింగ్‌ను కూడా సెక్రటరీ జనరల్ కలుసుకున్నారు. ఈ సందర్భంగా, గత బిమ్స్‌టెక్

సదస్సులో ప్రధాని చేసిన ప్రకటనను అనుసరించి, బిమ్స్‌టెక్ సెక్రటేరియట్ నిర్వహణ బడ్జెట్ కోసం 1 మిలియన్ డాలర్ల చెక్కును ఎంఏఎస్ లాంఛనప్రాయంగా అందజేశారు.

6. బిమ్స్‌టెక్‌లో మొత్తం 7 సభ్య దేశాలు (బంగ్లాదేశ్, భూటాన్, భారత్, మయన్మార్, నేపాల్, శ్రీలంక మరియు థాయ్‌లాండ్) ఉన్నాయి, ఇవన్నీ కూడా బంగాళాఖాతంలోని సముద్రతీరం లేదా దానిపై ఆధారపడి ఉన్నాయి. శ్రీలంక నిర్వహించిన గత బిమ్స్‌టెక్ సదస్సు సందర్భంగా, విశిష్ట అంతర్జాతీయ చట్టబద్ధ స్వరూపం కలిగిన పూర్తిస్థాయి ప్రాంతీయ సంస్థగా బిమ్స్‌టెక్ మారేందుకు బిమ్స్‌టెక్ చార్టర్‌ను నాయకులు ఆమోదించి, దీనిపై సంతకాలు చేశారు. బిమ్స్‌టెక్ ప్రాంతీయ సహకార అజెండాను మరింత ముందుకు తీసుకెళ్లడం అలాగే బంగాళాఖాత ప్రాంతంలో అభివృద్ధి మరియు ఆర్థిక సహకారం కోసం బిమ్స్‌టెక్‌ను ఒక శక్తివంతమైన ప్రాంతీయ సంస్థగా తీర్చిదిద్దడం కోసం బిమ్స్‌టెక్ సభ్య దేశాలతో కలిసి పని చేయడానికి భారత్ పూర్తిగా కట్టుబడి ఉంది.

**న్యూఢిల్లీ**

**ఆగస్ట్ 26, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.